# కన్యారాశి ఫలితములు



**ఉత్తర: 2,3,4 పాదములు**
**హస్త: 1,2,3,4 పా॥ చిత్త: 1,2, పా**

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆదాయం | - | 2 | వ్యయం | - | 11 |
| రాజపూజ్యం | - | 4 | అవమానం | - | 7 |

వీరికి సెప్టెంబరు 12 వరకు గురుడు 1ట తామ్రమూర్తి. తదుపరి 2ట రజిత మూర్తి. శని వత్సరమంతయు 4ట లోహమూర్తి, ఆగష్టు 17 వరకు రాహువు 12ట, కేతువు 6ట సువర్ణమూర్తులు తదుపరి రాహువు 11ట, కేతువు 5ట తామ్రమూర్తులు.

ఈ రాశివారికి ఆర్థిక, పుత్ర, దేహపుష్టి కారకుడైన గురువు సంవత్సరాది నుండి సెప్టెంబరు 12 వరకు జన్మరాశిలోను తదుపరి సంవత్సరాంతము వరకు కుటుంబ స్థానములోను సంచరించును. శని సంవత్సరాది నుండి జూన్ 19 వరకు అర్ధాష్టమ స్థానములోను జూన్ 20 నుండి వక్రముచే తృతీయములోను అక్టోబరు 25 వరకును తదుపరి 26 నుండి ధనూరాశిలోను సంచరించును. రాహువు వత్సరాది నుండి ఆగష్టు 17 వరకు వ్యయములోను తదుపరి 17 నుండి లాభములోను సంచరించును. కేతువు వత్సరాది నుండి షష్ఠ స్థానములోనూ తదుపరి పంచమంలోను సంచరించును. పరిశీలించగా ఈ రాశివారికి గురుడు సెప్టెంబరు 12 నుండి, శని జూన్ 20 నుండి అక్టోబరు 25 వరకు, రాహువు ఆగష్టు 17 నుండి కేతువు వత్సరాది నుండి ఆగష్టు 17వరకు యోగింతురు. ఈ రాశివారికి గురు, రాహు బలము పూర్తిగా కలవు. శని, కేతువుల బలము సామాన్యము. గురుని జన్మరాశి సంచారంలో శారీరక మానసిక రుగ్మతులు, అధిక ఖర్చులు, స్థానచలన సూచనలు, ధన స్థాన సంచార కాలములో ధనలాభం, కుటుంబ సౌఖ్యము. రాహువు లాభరాశి సంచారం అపూర్వ ధనలాభం, విజయప్రాప్తి. ఈ రాశి స్త్రీ పురుషాదులకు వివాహము కావలసినవారికి వివాహము జరుగును. ఉద్యోగప్రాప్తి, రాహు బలముచే రావలసిన ధనము చేతికి అందును. అర్ధాష్టమ శని సంచార కాలములో మాతృవర్గ మూలక క్లేశములు, బంధు నష్టం, మొత్తము సంవత్సరము మీద గురు, రాహు బలములు ఉండుటచే సకల శుభములు కలుగును. విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధింతురు. ఉపాధ్యాయులు పై అధికారుల మన్ననలు పొందుదురు. వ్యవసాయదారులకు రెండు పంటలు అనుకూలముగా నుండును. వ్యాపారులకు లాభకాలము. న్యాయవాదులు, వైద్యులకు, కళాకారులకు, వృత్తి పనివారలకు తమతమ వృత్తులలో లాభములనార్జింతురు. కళాకారులు సన్మానములను పొందుదురు. పాడిపరిశ్రమ, పౌల్ట్రీలు, ఫైనాన్స్ వారు మిక్కిలి లాభముల నార్జింతురు.

ఈ రాశివారికి అదృష్ట సంఖ్య **'5'**. 1, 3, 6, 8 తేదీలు, సంఖ్యలు ఆది, బుధ, గురు, శనివారములు కలసిన యోగించును. జన్మదోష నివారణ కొరకు శివాభిషేకములు జరుపుట శివస్తోత్ర పారాయణలు చేయుట. అర్ధాష్టమ శని దోష నివారణకు మందపల్లిలో శివాభిషేకము చేయించి, తిల దానమిచ్చుట చేయవలెను. శివ పార్వతులను దర్శించవలయును.

teluguc alendar.org

Copyrights to Gollapudi, TTD Relangi Tangirala - Sri Hemalambi Nama Samvatsaram 2017-2018 Rasi Phalalu. Read Disclaimer.